అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- పలు గ్రామాల్లో అభయా హస్తం దరఖాస్తులు స్వీకరణ

భువనగిరి అర్బన్, జనవరి 4 : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కమార్ రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో భాగంగా ఎల్‌బీనగర్‌లో నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజల నుంచి ప్రజాపాలన ఐదు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభయా హస్తం కింద పేదలకు దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా పథకాలను అందిస్తామని తెలిపారు. ఆర్డీఓ అమరేందర్, డీఆర్డీఓ నాగిరెడ్డి దరఖాస్తులలో నింపే విధానం వివరించారు. ముందుగా మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి ప్రజాపాలన ఉద్దేశాన్ని చదివి వినిపించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

- చౌటుప్పల్ : చౌటుప్పల్ 14,20 వార్డుల్లో గురువారం దరఖాస్తులు స్వీకరించారు.ఇందు కోసం ప్రతి వార్డులో 6 ప్రత్యేక కౌంటర్లు, ఒక హెల్ప్‌డెస్క్‌ను కూడా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఆర్డీఓ జగన్నాథరావు, ప్రత్యేక అధికారి పద్మజారాణి, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు బాబాషరిఫ్, సందగళ్ల విజయాసతీశ్ గౌడ్ పాల్గొన్నారు.
- చౌటుప్పల్‌రూరల్ : మండలంలోని తూఫ్రాన్‌పేట,మందళ్లగూడెం గ్రామాల్లో గురువారం గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరి కృష్ణ, ఎంపీడీఓ సందీప్‌కుమార్, మండల ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మి, సర్పంచులు చక్రం జంగయ్య, బూర్గుకృష్ణారెడ్డి, ఏనుగు బాలమణి, లింగస్వామి, రాజు పాల్గొన్నారు.
- భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముక్కుల, మెహర్‌నగర్, పోచంపల్లి పట్టణంలోని పద్మానగర్, సా యినగర్‌లో గురువారం ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, మండల ఇన్‌చార్జి విద్యాసాగర్, తాసీల్దార్ వీరాబాయి, ఎంపీడీఓ బాల శంకర్, మున్సిపాలిటీ ఇన్‌చార్జి దేవ్‌సింగ్, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, ఎంపీటీసీ, సర్పంచులు పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్: ఎల్‌బీనగర్ గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

- వలిగొండ : మండలంలోని పులగిల్ల, నర్సయ్యగూడెం, సుంకిశాల, నాగారం గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభల ద్వారా ప్రజల నుంచి దరఖాస్తులను అధికారులు స్వీకరించారు.కార్యక్రమాల్లో ఎంపీపీ నూతి రమేశ్‌రాజ్ ఎంపీడీఓ గీతారెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు జక్క వెంకట్‌రెడ్డి, తుమ్మల దామోదర్, రాచకొండ బచ్చయ్య, కృష్ణయ్య, ఎంపీటీసీలు బండారు ఎల్ల య్య, పసల జ్యోతి, బెలిదె సునీత, భాగ్యమ్మ పాల్గొన్నారు.
- బీబీనగర్ : మండలంలోని జంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, సర్పంచ్ దంతూరి బాలరాజు, ఎంపీఓ స్వాతి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : కనుముక్కులో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

వలిగొండ: పులిగిల్లలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీపీ రమేశ్‌రాజ్

చౌటుప్పల్ రూరల్ : తూఫ్రాన్‌పేటలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ వెంకటరెడ్డి

గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తులు

భువనగిరి అర్బన్, జనవరి 4: గురుకుల పాఠశాలల ఉమ్మడి ప్రవేశ పరీక్షలకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ హనుమంతు కె.జెండాగే కలెక్టరేట్‌లో గురువారం ఆవిష్కరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశానికి ఈనెల 6వ వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష వీటీజీసెట్ ఫిబ్రవరి 11న ఉదయం 11గంటల నుంచి మ ధ్యాహ్నం గంటల వరకు ఎంపిక చేసిన కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నట్లు డీసీఓ శ్రీరామ్ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో రాజపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింహచారి, గురుకులా సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యతను పరిశీలించి ధాన్యం అన్‌లోడ్ చేయించాలి

భువనగిరి అర్బన్, జనవరి 4 : గోదాములకు వచ్చే ధాన్యం నాణ్యతను పరిశీలించిన తర్వాత అన్‌లోడ్ చేయించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్‌రావు, ఎఫ్‌సీఐ మేనేజర్ రవికుమార్ సూచించారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి సమీపంలో గల గోదామ్‌లోని గురువారం నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం వెంటనే దిగుమతి చేసుకునేందుకు హమాలీలను పెంచుకొని త్వరగా అన్‌లోడ్ అయ్యేలా చూడాలని ఎస్‌డబ్ల్యూసీ మేనేజర్ యాదయ్యను ఆదేశించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపికృష్ణ, జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

ఎఫ్‌సీఐ అసిస్టెంట్ మేనేజర్‌తో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

విద్యార్థులకు వైద్య పరీక్షలు

గోకారంలో పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి

వలిగొండ, జనవరి 4: దివీస్ కంపెనీ ఆధ్వర్యంలో మండలంలోని గోకారం, జాలుకాల్వ పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోకారం సర్పంచ్ తుర్కపల్లి మాధవీ సురేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్స్, నోట్ బుక్స్, న్యూట్రిషన్ పుడ్స్ అందించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో జాలుకాల్వ సర్పంచ్ మద్దెల సందీప్‌కుమార్, దివీస్ కంపెనీ ప్రతినిధులు జయంత్‌కుమార్, వల్లూరి వెంకట్‌రాజు పాల్గొన్నారు.

రామన్నపేట ఎంపీపీ పై అవిశ్వాసం నోటీసు

ఆర్డీఓకు నోటీసును అందజేస్తున్న ఎంపీటీసీలు

రామన్నపేట, జనవరి 4: రామన్నపేట ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిపై ఎంపీటీసీలు అవిశ్వాసం ప్రకటించారు. 10 మంది ఎంపీటీసీలు తమ సంతకాలతో కూడిన అవిశ్వాస పత్రాన్ని చౌటుప్పల్ ఆర్డీఓ జగన్నాథరావుకు అందజేశారు. ఈసందర్భంగా ఎంపీటీసీలు మాట్లాడుతూవివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలఅభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా ఎంపీపీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. దాంతో ఎంపీటీసీలు సమావేశమై ఆమెపై అవిశ్వాసం ప్రకటిస్తూ మద్దతు ఉపసంహరించుకుంటున్నామని తెలిపారు. అవిశ్వాసం ప్రకటించిన వారిలో వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఎండీ రేహాన్, పూస బాలమణి, బడుగు రమేశ్, వనం హర్షిని, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, ఏనుగు పుష్పమ్మ, గోగు పద్మ ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

వలిగొండ, జనవరి 4: మండలంలోని నర్సయ్యగూడెం గ్రామానికి చెందిన ఎడవెల్లి కావ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నది. బాధితురాలికి సీఎం సహాయ నిధి నుంచి మ ంరైన రూ.లక్ష ఎల్‌ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో గురువారం బాధితురాలికి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేశ్‌రాజ్, ఎంపీటీసీ పసల జ్యోతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీస్

బీబీనగర్, జనవరి 4 : తొలిమెట్టు కోసం అందించిన అభ్యసన కరదీపికలను విద్యార్థులచే పూర్తి చేయించకుండా నిర్లక్ష్యం వహించిన ఎంపీపీఎస్,రంగాపూర్ ఉపాధ్యాయురాలు బి. పద్మశ్రీ, బీబీనగర్, ఎంపీపీఎస్ బి.గ్రాస్ ఫాలినాకు డీఈఓ నారాయణ రెడ్డి గురువారం షోకాజ్ నోటీసులను జారీ చేశారు. ఆయా పాఠశాలలను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తొలిమెట్టు కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయొద్దు హెచ్చరించారు.

ఆర్థిక సాయం

సంస్థాన్ నారాయణపురం, జనవరి 4: మండల కేంద్రానికి చెందిన ఫరీదా బేగం అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ భిక్షం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింతకింది ఉషా,ఉప్పల ఆంజనేయులు, అషాం ఫారూక్, బాకారం నాగరాజు, రహీమ్ షరిఫ్, రాసాల అంజి, పొట్ట గణేశ్,చింతకింది భాను పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో 10 రూపాయలకే భోజనం

చౌటుప్పల్, జనవరి 4 : నిరుపేదలకు సేవ చేయడం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. గురువారం చౌటుప్పల్‌లో హెచ్‌ఆర్సీ రైట్ టు ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన రూ.10 భోజన కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆకలితీర్చేందుకు ట్రస్టు ముందుకు రావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బొడిగెఅరుణాబాలకృష్ణాగౌడ్, ట్రస్ట్ చైర్మన్ బొల్లోజు శ్యాంకుమార్, నాయకులు మొగుదాల రమేశ్‌గౌడ్, మలిగె మల్లేశ్, బస్వయ్య, చెరుకు లింగస్వామి గౌడ్ పాల్గొన్నారు.

భోజన కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు

లూయీస్ బ్రెయిలీ జయంతి

బ్రెయిలీ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న సంక్షేమ శాఖ అధికారి అన్నపూర్ణ

భువనగిరి అర్బన్, జనవరి 4: లూయీస్ బ్రెయిలీ జయంతిని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ, మహిళ శిశు వికలాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా లూయీస్ బ్రెయిలీ చిత్ర పటానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి అన్నపూర్ణ, దివ్యాంగులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రెయిలీ లిపితోనే అంధులు లిపిని గుర్తించగలుగుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో దివ్యాంగుల జిల్లా కమిటీ సభ్యుడు బి.నర్సింహులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు మల్లేశం, పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వినతి

భువనగిరి సిటీ, జనవరి 4 : పట్టణంలోని ఏరియా దవాఖానలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరుతూ సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ ఆస్పత్రి సూపరింటెండెంట్ చిన్న నాయక్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్‌లో గర్భిణులకు ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్ క్యాంపులు పెట్టాలని, రోగులకు స్కానింగ్ అందుబాటులో ఉంచాలని కోరారు.

తెలంగాణ ఉద్యమంలో కేసు నమోదైన వారి వివరాలివ్వాలని వినతి

భూదాన్ పోచంపల్లి జనవరి 4 : తెలంగాణ ఉద్యమంలో కేసులు నమోదైన వారి వివరాలను అందించాలని కోరుతూ ఎస్ఐ విక్రం రెడ్డికి నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దొడ్డిమోని చంద్రంయాదవ్, కందాడి సుధాకర్‌రెడ్డి, బైరు రామాంజనేయులు గౌడ్, సింగనబోయిన సత్యనారాయణ, చిలువేరు బాలనర్సింహ, చింతకింది కిరణ్, చింతల రామకృష్ణ పాల్గొన్నారు